
# ఫూల్

'విపంచి'




ఎర్రటి పోస్ట్ డబ్బాకేసి ఎంతో ఆశగా, ఆసక్తిగా చూస్తున్నాడు వెంకట్.

అయిదు నిమిషాలనుండి ఆ పోస్ట్ డబ్బాకేసే చూస్తున్నాడతను.

రోడ్డుమీద పోతున్న జనాభా వెంకట్‌కేసి మధ్య మధ్యలో అనుమానపు మొగుళ్ళ చూపులు విసురూ్త, అరక్షణమాగి వెళ్ళిపోతున్నారు.

ఆ పోస్ట్ బాక్స్ దగ్గర కనీసం మళయాళపు సినిమా పోస్టర్‌కూడాలేదు. మరెందుకతను అచట నిలబడినాడు ?

వెంకట్ చేతివాచీకేసి చూసుకున్నాడు. నాలుగ్గంటల ఇరవై ఐదు నిమిషాలయ్యింది. ఇంకో అయిదు నిమిషాలలో పోస్ట్‌మేన్ వచ్చేస్తాడు. లెటర్స్ అన్నీ కలెక్టుచేసి... "తోకా, ఈకా లేని పిట్ట తొమ్మిది సందుల అవతలికెళుతుంది."

వెచ్చటి నిట్టూర్పు గాఢంగా విడిచి, జనం మధ్యలో కలిసిపోయాడు వెంకట్.

చాలా మంది బోల్డు లెటర్స్ పోస్ట్ చేస్తారు. కొన్నింటికి మాత్రం 'రాయల్ ట్రీట్‌మెంట్స్' జరుగుతుంటాయి. రాయల్ ట్రీట్‌మెంట్స్ అంటే ఏమీ లేవు. సింపుల్‌గా మోచేతిని పోస్ట్ డబ్బాలోనికి పోనిచ్చి లెటర్‌ని జాగ్రత్తగా విడచి, సంతృప్తిపడి, మళ్ళీ మనసూరుకోక సదరు డబ్బామీద మొట్టికాయ వెయ్యటం లాంటివి.

ఇలాంటి మహత్తర కార్యక్రమాలనంతరం కూడా ఆ లెటర్ గమ్యాన్ని చేరుతుందా లేదా అని అనుమానపడటం సహజం.

ప్రస్తుతం వెంకట్ ఆలోచనలు దానికి పూర్తిగా విరుద్ధం. లెటర్ డబ్బాలో వెయ్యని క్షణం, అదెంత త్వరగా గమ్యం చేరితే అంత బాగుంటుందనుకున్నాడు. ఉత్తర మేసిన వుత్తర క్షణం అది పోస్టల్ డిపార్ట్‌మెంట్‌వారి ఇంద్రజాల మహేంద్రజాల చేతివాటానికి లోనయ్యి, చేరక పోతే బాగుణ్ను అనుకుంటున్నాడు.

కాని అంతలోనే అతడి మనస్సు, ఆ ఆలోచనని పూర్తిగా కొట్టిపడేసింది. 'అమ్మో! ఆ లెటర్ తనెంత కష్టపడి, వ్రాసాడు! నిన్న రాత్రి 'జనరంజని' అంతా ఓపిగ్గా విని, వచ్చిన ఆత్రేయ పాటల్లోని ప్రేమ పదాలన్నింటిని నోట్‌చేసి, ఆ తర్వాత సెకండ్‌షోకి,'ఏయన్నార్' రొమాంటిక్ సినిమాకిపోయి, ఆ డైలాగ్స్ అన్నీ బట్టీపట్టి... రాత్రంతా నిద్రపోకుండా, సిగరెట్లు తగలేసి, గంటన్నర కష్టపడి, ఈ ప్రేమ లేఖ తయారు చేసాడు. ఇది చేరక పోవటమే" అనుకున్నాడు వెంకట్.

ఆలోచనల నుండి బయటపడి, బజార్లోని జనంకేసి చూసాడు వెంకట్.

'అందాలన్నీ' తీరిగ్గా కబుర్లు చెప్పుకుంటూ, పూలు కొనుక్కుంటూ వెళ్ళిపోతున్నాయి. వారి వేనకే బుద్ధిమంతుల్లా అందాల్ని ఫాలో అవుతున్నారు 'డ్యూటీ' కానిస్టేబుళ్ళు.

కామెంట్ చేయటానికి ప్రయత్నించాడో కొంటె కుర్రాడు. "మేరా దిల్! నువ్విలా పూలు కొంటుంటే, నా 'దిల్' నేనే స్వయంగా పూలు కొనివ్వలేకపోతున్నందుకు నన్ను కోప్పడుతుంది" జేబు దగ్గర భద్రంగా చేతిని వుంచుతూ, డైలాగ్ చెప్పాడా కుర్రాడు. అతడి 'దిల్' కోప్పడటం సంగతేమో కాని, అతగాడి 'అందం' మటుకు నిజంగానే కోప్పడి, చీవాట్లు పెట్టింది.

"అందాలు నిర్దయులు", అది చూసి, అనుకున్నాడు వెంకట్.

"అందాలే కాదు, ఆ హర్నాధ్ కూడా హృదయం లేని వెధవ. ప్రేమ గూర్చి తెలియని ఫూల్."

ఆడవాళ్ళపై 'కామెంట్స్' చేయడమన్నది కుర్రాళ్ళ జన్మహక్కు. ఈ స్వతంత్ర భారత 'డ్యూటీ కానిస్టేబులు'గా తను, తన హక్కును వినియోగించుకుంటుంటే, కోప్పడుతాడా ? పైగా 'క్లాసు' తీసుకుంటాడా ? వాడేమన్నా బుద్ధుడా, శంకరాచార్యుడా! వాడి బోధ విని తను మారిపోవడానికి ?

వాడే కదూ తనిలా లెటర్ వ్రాయడానికి కారణం. కసిగా పళ్ళు కొరుక్కున్నాడు వెంకట్. "అసలే పోస్టల్ రేట్లు పెరిగిపోయి, ప్రేమికులందరూ ఏడుస్తుంటే, తన చేత డబ్బులు ఖర్చు పెట్టిస్తాడా ? రేపీపాటికల్లా గురుడి మొహం అయ్యర్ హోటల్లో పెసరట్టులా మాడిపోతుంది" అనుకుని, నవ్వుకున్నాడు.

ఆటోమేటిగ్గా అతనికి గడియారపు ముళ్ళ క్రింద కరిగిపోయిన 'నిన్న' గుర్తుకొచ్చింది.

నిన్న ఇంచుమించు ఇదే వేళలో—

''హలో హర్నాథ్ ! బాపున్నావా !''

ముఖానికి పౌడరద్దుకుంటున్న హర్నాథ్ ప్రక్కకి తిరిగాడు. స్టైయిల్‌గా సిగరెట్ కాలుస్తూ, నిలబడి వున్నాడు వెంకట్.

''హలో ! గుడ్ ఈవెనింగ్ ! ఏమిటీ సంగతులు ?''

''ఏమున్నాయి ! ఈవెనింగ్ కదా, అలా బీచ్ దగ్గరకి పోదామని'' చిద్విలాసంగా నవ్వేస్తూ, అన్నాడు వెంకట్.

''షికారుకా?! ఇవ్వాళే కదా మన ఎగ్జామ్స్ టైమ్‌టేబిల్ వచ్చింది. ఇంకో రెండు నెలలు కూడా లేవు శ్రద్ధగా చదవకపోతే పాసవటం కష్టం.''

''బాబోయ్ ! మహానుభావా ! బుద్ధి తక్కువై కదిలి[illegible]. నాకు తెల్సు నువ్వొట్టి 'బాఢీ' [illegible]వని [వెంకట్ డిక్షనరీలో బాఢీమంతుడనగా ముసలి బుద్ధులున్న వాడని భాష్యం]ఏదోఅడిగాను కనుక ఈ ఒక్కసారికి రా!'' చేతులు జోడిస్తూ, అన్నాడు వెంకట్.

బయల్దేరక తప్పింది కాదు హర్నాథ్‌కి.

బీచ్‌వైపు నడవటం ప్రారంభించారిద్దరూ.

''ఆహా ! ఏ పూర్వజన్మ సుకృతమోగాని, యిలా సాయంకాలపు సౌందర్యాలని వీక్షించే అదృష్టం కలుగుతోంది'' చెప్పాడు వెంకట్.

''నిజమే వెంకట్ ! ఈ సాయం సంధ్య, సాయంకాలపు నీరెండని దూరంగా తరిమికొడ్తున్న నిశీధికాంత,గూళ్లకి చేరుకొంటున్న పక్షులు...''

''స్టాప్, స్టాప్ ! ఆ పక్షులు గొడవ వదిలేసెయ్. ఇలా నేలమీది 'బ్యూటీ బర్డ్స్'ని చూసి, తరించు తండ్రీ !''

''వెధవబుద్ధి, నువ్వునూ ! వాళ్లని చూసి, ఎందుకు మీరలా మారిపోతారో నాకర్థం కావటం లేదు.''

హర్నాథ్ మాటలకి కోపమొచ్చింది వెంకట్‌కి. ''ఇదిగో ! నువ్వెంత తెలుగు బి. ఎ. లయినా యిలా పెద్ద ప్రవరాఖ్యుడి ఫోజులు కొట్టమాకు.

అందాల్ని చూసి, ఆరాధించడానికి, కళాహృదయముండాలి. నువ్వొట్టి జడపదార్థానివి, మళ్లీ నీ జన్మలో ఎప్పుడైనా చూడగలవా ఈ అందాల్ని ? ఇలా చూస్తూ పోతుంటే మన 'థిల్'కి ఎంత 'థ్రిల్'గా వుంటుందో ఆలోచించావా ?''

ఏదో అనబోయాడు హర్నాథ్. అతని మాటలకి అడ్డుతగిలాడు వెంకట్. ''నువ్వుండు కాసేపు ఇంద్రధనుస్సు కదిలి వస్తోంది.''

వెంకట్ మాటలకి ఆశ్చర్యపోయి, ఆకాశంలోకి అయోమయంగా చూడసాగాడు హర్నాథ్ ''ఏదీ, ఎక్కడా ఇంద్రధనుస్సు ?''

''ఆకాశంలోనే కాదు, భూమ్మీద కూడా ఇంద్రధనుస్సు లుంటాయి'' దూరంగా వేలితో చూపిస్తూ, చెప్పాడు వెంకట్.

# ఫూల్

దూరంగా కొంతమంది అమ్మాయిలు రంగు రంగుల చీరెలు చుట్టుకుని ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ కదలిపోతున్నారు.

వెంకట్ ఉద్దేశ్యంలో ఇంద్రధనుస్సు అనగా ఇంతులని భావం.

''ఇంద్రధనుస్సు ఉండేది క్షణకాలమేరా బ్రదర్, అలాంటిదే మీ ''అ. ఆ'' కూడా'' అన్నాడు హర్నాథ్.

''అ. ఆ. నా ?'' ఆశ్చర్యపోయాడు వెంకట్.

''అ. ఆ. అనగా అందాల ఆరాధన. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే బీటు కాయటం.

ఎవరో ఒక అందమైన అమ్మాయిని చూసి, ఆ అమ్మాయి అందానికి ఆకర్షించబడి, ప్రేమించామనుకుంటారు. ఆ తర్వాత ఆ అమ్మాయి అంగరక్షకుడి డ్యూటీ చేబడతారు.

ఆ అమ్మాయి ఎక్కడికెళ్తే, అక్కడికెళ్తారు. అలా ఓ ఆరువారాలు గడిపి, తెగించి, లవ్ లెటర్ వ్రాస్తారు. ఆ లేఖ చిత్తుబుట్టకి టిఫెన్ కాబడుతుంది. అంతే, మీ ప్రేమతీగలు తెగిపోతాయన్నమాట. ఆపై దేవదాసు ఫోజు కొట్టి, సిగరెట్లు తెగ కాల్చేస్తారు. మళ్ళీ ఇంకో అమ్మాయికి ... మొదలెడతారు.

కాని ప్రేమన్నది ఒక అపురూప భావన. మీలాంటి వాళ్ళందరూ కలిసి, దాన్ని ఖూనీ చేస్తున్నారు. నిజమైన ప్రేమని వెల్లడించడానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. ప్రేమించబడటమనేది ఒక వరం'' హర్నాథ్ మాటలకి అదిరిపోయాడు వెంకట్. అంతే కాకుండా, అరికాలి మంట నెత్తికెక్కిందికూడా.

''అరి దుర్మార్గుడా ! నాకే 'ప్రోగ్రామ్' పెడతావా ! మా ప్రేమ గూర్చి నీతులు చెబుతావా ? సరే, కాస్కో'' అని కసిగా అనుకుని,

## కాలోరగం..!

గతాన్ని జీర్ణించుకుని
నేటిని కబళిస్తూ—
రేపటికి అర్రులు
చాస్తూ—
సాగిపోతూంది
కాలోరగం—!
అనంత వేగంతో
ముందుకు.

—డి. సి. కేశవరావు

ఖద్యోత విద్యోత మానమండలంబువోలె మండిపడి, 'దుర్గ'కి లవ్ లెటర్ వ్రాయటం మొదలెట్టాడు.

కనకదుర్గ పేరుకి తగ్గట్లుగానే మహంకాళి. పేరు కొద్దిగా అందంగా లేకపోయినా, మనిషి మాటుకు అందంగానే వుంటుంది. ఆమె అంటే అందరికీ భయమే.

అటువంటి చండీరాణికి, హర్నాథ్ పేరుతో తావున్నర లవ్ లెటర్ వ్రాసి, పోస్ట్‌లో పడేసాడు ...

ఆ లేఖ రేపు మధ్యాహ్నం కల్లా అందుతుంది. అది అందుకోగానే కనకదుర్గ కళ్ళల్లో 'క్రోధరేఖ' కదలాడి, జలపాతం వలె కదలి, హర్నాథ్‌పై కరాళీ తాండవమాడేస్తుంది.'' కళ్ళల్లో నిప్పులు కురిపించి, హర్నాథ్‌ను ఆర్పేయటం తథ్యం.''

ఎన్నెన్నో వూహించుకొంటూ, ఆ రాత్రి హాయిగా పడుకున్నాడు వెంకట్.

* * *

వెంకట్ ఊహించిన 'రేపు' రానే వచ్చేసింది.

మార్నింగ్ షో ఒక పాత ఇంగ్లీష్ సినామా చూసి, మధ్యాహ్నం మూడుగంటల ప్రాంతాన కాలేజీకెళ్ళాడు వెంకట్.

క్లాస్ మామూలుగానే వుంది. సంచలనం ఏమీ కన్పించలేదు. కనకదుర్గ, హర్నాథ్‌ల కోసం ఆత్రంగా వెదికాయి వెంకట్ కళ్ళు.

వారిద్దరూ ఎక్కడా కన్పించలేదు. ''ఏమయ్యారబ్బా ! ఆఁ ! మనోడి జాతకం ప్రిన్సిపాల్ రాసేస్తున్నాడేమో'' అనుకుని, ప్రిన్సిపాల్ రూమ్ దగ్గరకెళ్ళాడు. అక్కడా ఏమీ సంచలనంలేదు.

ప్యూన్ కొండయ్యని పిల్చి, ''ఇవాళ ఎవర్నయినా డిబార్ చేసారా ?'' అనడిగాడు.

దానికి ప్యూన్ యిచ్చిన జవాబు పూర్తిగా వెంకట్‌ని నిరాశ పర్చింది.

అలాంటిదేమీ ఆరోజు జరగలేదు. మరైతే కనకదుర్గ తన అన్నయ్యతోనో, తమ్ముడితోనో, హర్నాథ్‌ని కొట్టించిందా ? ప్రశ్నించుకుని, ''అలాగే అయివుంటుంది'' అనుకుంటూ, బోటనీ లేబ్ మీదుగా వస్తుంటే, పకపకా నవ్వులు విన్పించాయి.


చటుక్కున తొంగి చూసాడు వెంకట్.

అంతే ! అతడి కళ్ళు బైర్లుకమ్మాయి.

హర్నాథ్, కనకదుర్గ ప్రక్కప్రక్కనే ... ఒకరి వళ్ళు మరొకరికి తగిలేంత దగ్గరిగా నిలబడి, కబుర్లు చెప్పుకుంటున్నారు.

కనకదుర్గ లోగొంతుకతో అంటుంది. ''మిమ్మల్నేనాటి నుండో ప్రేమిస్తున్నా. మీరన్నా, మీ ప్రవర్తన అన్నా నాకు మహా యిష్టం. కాని ఇన్నాళ్ళూ మీ వైపు నుండి ఏమీ చలనం లేదు.

# దక్షిణాదిలో రెండవ రామేశ్వరము!



ప్రధాన ఆలయ గోపురం


కడప జిల్లాలో ప్రొద్దుటూరు పట్టణము నానుకొని పవిత్ర పెన్నానది ప్రవహిస్తున్నది ఒకనాడీ ప్రాంతము అరణ్యమయము ఈ ప్రాంతములోనే వెలిసిన అత్యంత పురాతన ఆలయమే "రెండవ రామేశ్వరం"గా ప్రసిద్ధి చెందినది ప్రకృతి శోభలకి ఆలవాలమై మర్రి, మద్ది, మారేడు, సరుగుడు చెట్లతో విశాలమైన ఇసుక మైదానములతోనున్న ఈ ప్రాంతములో, త్రేతాయుగములో శ్రీ రామ చం ద్రు ని చే ప్రతిష్ఠింపబడినదీ శివాలయమునందలి 'శివ లింగము' ఇది ఇసుక లింగముగా ప్రసిద్ధి చెందినది


రావణ సంహారానంతరము శ్రీరాముడు సీతా, లక్ష్మణ, హనుమంతులతో పురోహితుడైన వశిష్ఠునితో కలిసి పెన్నానది ప్రాంతమున, నది వెంబడే పయనిస్తూ ప్రొద్దుటూరు ప్రాంతానికి చేరేసరికి సూర్యుడు ఉదయిస్తూవున్నాడట

అప్పుడొక మార్జాలము రాముని కాళ్లకడ్డము నడవడము గమనించిన పురోహితుడు దివ్య దృష్టితో తిలకించి, ఆ మార్జాలము రావణుని ప్రేతాత్మగా తెలుసుకుని దానిని సంహరింపుమని కోరగా శ్రీరాముడు బాణముతో ఆ మార్జాలమును సంహరించాడు

పిల్లిని చంపిన పాప పరిహారార్థము శివ లింగాన్ని ప్రతిష్ఠించడానికి శ్రీ రా ము డు హనుమంతుని కాశికి వెళ్లి శివలింగము తెమ్మని ఆజ్ఞాపించాడు ముహూర్తము దాటిపోతున్నా హనుమంతుడు రాకపోవుటచే ప్రక్కనున్న నదిలోని ఇసుకతో లింగమును చేసి, ప్రతిష్ఠచేసెను మరికొంతసేపటికి హనుమంతుడు కాశినుండి శివలింగముతో వచ్చి, ప్రతిష్ఠ జరిగినదని గ్రహించి, రామభద్రునిపై కినుకతో నొకమూల కూర్చొనెను శ్రీరాముడు హ ను మం తు ని శాంతింపజేసి, ఆయన తెచ్చిన లింగమునుకూడా దాని ప్రక్కనే ప్ర తి ష్ఠిం చి, మొదట హనుమంతునిచే తీసికొనిరాబడిన లింగమునకే పూ జా ది క ము లు జరుగుతాయని చెప్పగా

పల్లవ రాజులనాటి శిలాశాసనం





గా లి గో పు ర ం

హనుమంతుడు సంతోషమున గంతులు వేసెనట త్రేతాయుగము గడిచి, ద్వాపరము దాటి, కలి యుగము వచ్చిన తరువాత, ఈ ఆలయము కొంచెమభివృద్ధి చెందింది పల్లవరాజులకాలములో ప్రాకారగోపురములు అభివృద్ధి చెందినట్లు శాసనాధారము కలదు కానీ శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠించబడిన మొదటిలింగము రామేశ్వరముగా ప్రసిద్ధిచెంది పూజలందుచుండగా, రెండవ లింగము ప్రొద్దుటూరులోని రామేశ్వరములో రెండవ రామేశ్వరముగా ప్రసిద్ధిచెంది, భక్తుల నాకర్షించుచున్నది

ప్రొద్దు పొడిచెడివేళ మార్జాలమును సంహరించిన ఈ ప్రదేశము ప్రొద్దుటూరుగా అభివృద్ధి చెందినదని స్థల పురాణము చెప్పుచున్నది భారతదేశములో శ్రీరామునిచే విజయ ప్రాప్తికై ప్రతిష్ఠింపబడిన మొదటి శివ లింగము తమిళనాడులోని రామేశ్వరముకాగా, ఆ మహాపురుషునిచే ప్రతిష్ఠింపబడిన రెండవ శివ లింగము ప్రొద్దుటూరు నందలి రెండవ రామేశ్వరముగా నిలిచిపోయినది

— వి. వీరారెడ్డి

ఇన్నాళ్ళకిలా ఆ లవ్ లెటర్ ద్వారా—" ఇంక ఆ తర్వాత మాటలు వినబుద్ధెయ్యలేదు వెంకట్‌కి

*　　*　　*

ఆ రోజు సాయంత్రం వెంకట్ ఒంటరిగా కూర్చుని వున్నప్పుడు, వచ్చాడు హర్నాథ్ "థ్యాంక్యూ బ్రదర్! ఎన్నాళ్ళనుండో నేను దుర్గని ప్రేమిస్తున్నాను కానీ చెప్పలేక పోయాను

ఇవాళ 'దుర్గ' తనకొచ్చిన లవ్‌లెటర్ని చూపించింది వ్రాతని బట్టి, నువ్వేనని తెలిసి పోయింది ఆఖరికి నాకా పోస్టేజీ ఖర్చు కూడా లేదు ఏమైనా మమ్మల్నిద్దర్నీ ఇలా కలిపినందుకు నీకు నా శతకోటి కృతజ్ఞతలు " ఆ ముక్క చెప్పి, వెళ్ళిపోయాడు హర్నాథ్

కనుమరుగవుతున్న అతడికేసి చూస్తూ, "ఫూల్"ని కసిదీరా తనని తిట్టుకున్నాడు వెంకట్ ★

**అంకితం**

ఈ కథకి ఐడియా ఇచ్చిన మిత్రుడు గుర్నాథ్‌కి కృతజ్ఞతలతో — రచయిత